వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే కొండంత బలం

పోడూరు: వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే కొండంత బలమని పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి అన్నారు. మండలంలోని వద్దిపర్రు, రావిపాడు, పెనుమదం గ్రామాల్లో గురువారం పర్యటించిన ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను పరిచయం చేసుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయబావుటా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పట్నుంచే అలుపెరగని సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ మాట్లాడుతూ గోపిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, పెనుమదం సొసైటీ చైర్మన్ కొత్రపాటి వీరాస్వామి, ఉప సర్పంచ్ పితాని చిన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వడ్లపాటి సురేష్, ఎంపీటీసీ సభ్యుడు చుట్టుగుల్ల ఆంజనేయులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పోడూరు మండలం రావిపాడులో మాట్లాడుతున్న పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోపి

చంద్రయాన్–3 విజయోత్సవ సంబరాలు

మొగల్తూరు: ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రామరాజు ఆకాంక్షించారు. చంద్రయాన్–3 విజయవంతమైన సందర్భంగా గురువారం గ్రామంలో విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చిన ఇస్రో శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ర్యాలీలో సర్పంచ్ కొపనాతి పల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు జేజేలు

పాలకొల్లు సెంట్రల్: ప్రపంచ పటంలో నెంబర్ వన్ స్థానం కల్పించిన ఇస్రో శాస్త్రవేత్తలకు దేశం మొత్తం జేజేలు పలుకుతోందని గ్రూప్ 1 విజేత రావూరి అభిషేక్ అన్నారు. గురువారం స్థానిక మారుతి సెంటర్‌లో జరిగిన చంద్రయాన్ – 3 విజయోత్సవ ర్యాలీలో ఆయన ఎంఈవో గుమ్మళ్ల వీరాస్వామితో కలిసి పాల్గొన్నారు. చంద్రయాన్ విజయోత్సవం రోజునే 15 ఏళ్ల బాలుడు ప్రజ్ఞానంద్ ప్రపంచ చెస్ పోటీల్లో డ్రా చేసుకోవడం అభినందనీయమని, ఆ యువకుడు కూడా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ర్యాలీలో సీహెచ్ఆర్ అండ్ ఎస్పీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, దీప్తి స్కూల్, వైష్ణవి స్కూల్ విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు. విద్యార్థులు భరతమాత వేషధారణలో, భారతదేశం చిత్రపటం, ఇస్రో పేరు ఆకృతిలో నిలబడి జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం 130 అడుగులు జాతీయ జెండాతో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌వీ సుధాకర్, రేలంగి నర్సింహారావు, కుంపట్ల రామ్ గోపాల్, కుంపట్ల లక్ష్మణ్ గోవింద్, మానేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లులో ర్యాలీలో పాల్గొన్న రావూరి అభిషేక్

ఏఎస్ఎన్ఎం కళాశాలలో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చంద్రయాన్ – 3 విజయోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ భారతదేశ సైంటిస్టులు, ఇస్రో గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ జి.మహేష్, వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

పెనుగొండ: రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించి వారికి అండగా నిలవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. గురువారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద వెలుగు శాఖ ఆధ్వర్యాన ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డ్వాక్రా మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెనుగొండ మండలంలో రూ.141 కోట్లు రుణమాఫీ అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్లలోనూ పావలా వడ్డీ సొమ్ము సైతం పూర్తిగా ఇవ్వకుండా మోసగించారన్నారు. మండల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనుకు శ్రీనివాసరావు(జెంత్రీ) మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఒక్క పైసా కూడా రుణమాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారన్నారు. మహిళలను మోసగించిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, బాలం సత్తిరాజు, జిల్లా కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ఎంపీడీవో టి.శ్రీనివాస దొర, ఏపీఎం జి.ప్రభుదాసు, వైఎస్సార్ సీపీ నాయకులు, సీసీలు, సీఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.


పెనుగొండలో మహిళలకు జగనన్న తోడు చెక్కులను అందజేస్తున్న ఎంపీపీ పెద్ద, ఎంపీటీసీ సభ్యులు

గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక బీఆర్ఎంవీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి 2 ఆర్‌వీ శర్మ మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 29 వరకు జిల్లాలో తెలుగు భాషపై అవగాహన కల్పించడం, భాషపై విద్యార్థులకు క్విజ్, కవితలు, సామెతలు, కథలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దత్తత గ్రామంగా చినమల్లం ఎంపిక

పెనుగొండ: మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం దత్తత గ్రామంగా పెనుగొండ మండలం చినమల్లం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు వరి పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఎం.భరతలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన దత్తత గ్రామ స్వీకరణ సభలో ఆమె మాట్లాడారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి వెనుకబడిన గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామ దత్తత పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. చినమల్లంలో వరి పంటతో పాటు, కొబ్బరి, కూరగాయలు, పాడి పరిశ్రమ, మహిళా సమాఖ్యలు ఎక్కువగా ఉండటం వలన దత్తతతో గ్రామ సర్వతోముఖాభివృద్ధికి అనువుగా ఉంటుందని వివరించారు. రాబోయే మూడేళ్ల వరి, కూరగాయల పంటలతో పాటు నూతన రకాలను ప్రయోగాత్మకంగా పరిశీలించడం, సామూహిక ఎలుకల నిర్మూలన, సమగ్ర పంట యాజమాన్యంపై అవగాహన, గ్రామస్తులు, పశువుల ఆరోగ్య శిబిరాల నిర్వహణ, గ్రామీణ మహిళలకు వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాల నిర్వహణ చేపట్టనున్నట్లు వివరించారు. వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న ఎంటీయూ 1318 రకానికి ఎక్కువ ఎరువులు వాడటం వలన ఎక్కువ పంట కాలం తీసుకుంటుందన్నారు. అదేవిధంగా పీఆర్ 126 రకం పొడవు, సన్న గింజ వర్గానికి చెందినదని, ఈ రకం ప్రభుత్వ కొనుగోలులో లేనందున, బయట మార్కెట్ ఉన్నపుడు మాత్రమే సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు ఏడుకొండలు, వ్యవసాయాధికారి స్పందన, వ్యవసాయ సహాయకుడు మనోజ్, శాస్త్రవేత్త డాక్టర్ ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.


రైతుకు మొక్కను అందజేస్తున్న ఏడీఆర్ డాక్టర్ భరతలక్ష్మి

పంచాయతీలకు చెత్తబుట్టలు


పంపిణీకి సిద్ధంగా ఉన్న చెత్త బుట్టలు

పోడూరు: జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకంలో భాగంగా ఇంటింటికీ పంపిణీ చేసేందుకు మండలంలోని గ్రామ పంచాయతీలకు చెత్తబుట్టలను సరఫరా చేస్తున్నారు. ప్రతి ఇంటికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయడానికి రెండేసి బుట్టలను పంపిణీ చేయనున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 16వేల చెత్త బుట్టలు అవసరం కాగా, ఇప్పటి వరకు 10 వేల చెత్తబుట్టలు ప్రభుత్వం నుంచి వచ్చినట్లు ఎంపీడీవో డి.సుహాసిని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నుండి చెత్తబుట్టలను గ్రామ పంచాయతీలకు సరఫరా చేస్తున్నారు. ప్రజలంతా చెత్తబుట్టలను వినియోగించాలని జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఎంపీడీవో డి.సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు కోరారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

పాలకొల్లు అర్బన్: దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు కోరారు. దేశ భవిష్యత్తు ఓటు అనే ఆయుధంపై ఆధారపడుతుందని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని ఉల్లంపర్రు డాక్టర్ సబితా జూనియర్ కళాశాలలో గురువారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించినట్లు చెప్పారు. ఎంఈవో గుమ్మళ్ల వీరాస్వామి, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎంఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

వేదుల రామశేఖర్ [illegible]
అడ్వకేట్,
[illegible]

కిక్కిరిసిన మార్కెట్

నరసాపురం రూరల్: నరసాపురం పట్టణంలో మార్కెట్ గురువారం కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో మహిళలు పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున మార్కెట్‌కి చేరుకున్నారు. దీంతో సాయంత్రానికి బంగారు, వస్త్ర దుకాణాలు, కిరాణా మార్కెట్, పువ్వుల దుకాణాలు, అరటి పండ్లు, గాజులు షాపులు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఇప్పటికే పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి.

జ్వర పీడితులను ఆదుకోవాలి

పెనుగొండ: తామరాడలో జ్వరాలను అరికట్టి, బాధితులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆయన ప్రతి కుటుంబంలోనూ జ్వర పీడితులు ఉన్నారని తెలిపారు. బాధితులు పాలకొల్లు, పెనుగొండ, తణుకు ప్రయివేటు ఆసుపత్రుల్లో చేరి ప్రాణాలు రక్షించుకుంటున్నారన్నారు. పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరారు. ఆయన వెంట పార్టీ గ్రామ కార్యదర్శి మామిడిశెట్టి వెంకట్రావు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భీమవర (ప్రకాశంచౌక్): జిల్లాలో ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటన తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, కలెక్టరేట్‌లో ఎన్నికల విధులు నిర్వర్తించటానికి 8 డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అభ్యర్థులు పశ్చిమగోదావరి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 27 ఆఖరు తేదీగా పేర్కొన్నారు. ఎంపికై న వారికి రెమ్యూనరేషన్‌గా నెలకు రూ.18,500 చెల్లించనున్నట్లు తెలిపారు. రాత పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, అభ్యర్థి వయస్సు 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు.

గంగానమ్మ జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని రెస్ట్ హౌస్ రోడ్డు శివారులో వెలసిన శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతరను గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాలర్ల సంఘం సొసైటీ ఆధ్వర్యాన ఏటా జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి.





















